ఘనంగా పీజేఆర్ జయంతి వేడుకలు



పీజేఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

అల్వాల్: మాజీమంత్రి పి.జనార్దన్‌రెడ్డి జయంతిని వెంకటాపురం కాంగ్రెస్ సీనియర్ నేతలు సంజీవ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, అశోక్‌రెడ్డి, చంద్రశేఖర్, నందకుమార్, శివకుమార్, సాయికుమార్, నిరంజన్, సుధాకర్, కిట్టు, మల్లేష్‌యాదవ్, సూర్యకిరణ్, నాగేశ్వర్‌రావు, అంబ, నీలేష్, శివ, సుదర్శన్‌రెడ్డి, జోసెఫ్, సదానంద్, వీనస్ మేరీ, పద్మ, నిర్మల, లక్ష్మి తదితరులున్నారు.

పద్మశాలీ సంఘం నూతన అధ్యక్షుడిగా కృష్ణ



ఉప్పల్: బీరప్పగడ్డ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా సామల కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా యెన్నం రాజేందర్ ఎన్నిక కాగా.. అనంతరం నూతన కార్యవర్గం ఏర్పాటైంది.

ప్రత్యేక పూజలు

మౌలాలి: ధనుర్మాసం సందర్భంగా మౌలాలి ఆర్టీసీ కాలనీ తిరుమల్‌నగర్‌లో అన్నమాచార్య సహిత శ్రీదేవి గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు వెంకటాచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మేక కృష్ణకుమారి, సాయిరాం, యశ్వంత్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి ప్రదర్శన



మల్లాపూర్: తెలంగాణ సరస్వతి పరిషత్ నేషనల్ ప్రీమియం అవార్డు 2024 -25 కార్యక్రమంలో భాగంగా శ్రీసాయి అకాడమీ లక్ష్మీసౌజన్య శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. సాయిగగన్, యూతికా, సాన్వి, సహస్ర, శ్రీవల్లి, లేఖ్యశ్రీ, లోహితలకు బహుమతులు ప్రదానం చేశారు.

వెజ్ బిర్యానీలో బొద్దింక !

ఉప్పల్: ఓ హోటల్ నుంచి స్విగ్గీలో బిర్యానీ ఆర్డర్ తెప్పించుకున్న వ్యక్తికి చేదు అనుభవం ఎదురైంది. వెజ్ బిర్యానీ తిందామని ప్యాకింగ్ తెరిచి చూసేసరికి బొద్దింక దర్శనం ఇచ్చింది. అప్పటికే కొంత బిర్యానీని తిన్న అతడు తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. సదరు హోటల్ నిర్వాహకులను నిలదీయగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని ఆవేదన వ్యక్తం చేశాడు. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తే సెలవు రోజు కావడంతో ఎవ్వరూ స్పందించలేదని బాధితుడు వాపోయాడు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి, హోటల్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాడు.

మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా రాజబాబు



మల్లాపూర్: ఉప్పల్ నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా నాచారానికి చెందిన రాజబాబు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియోజకవర్గం కన్వీనర్‌గా గంధం నాగేశ్వర్‌రావు పటేల్, చీఫ్ అడ్వైజర్‌గా లక్ష్మీనారాయణ పటేల్, సత్యనారాయణ, వెంకన్న, సత్యనారాయణ నియమితులయ్యారు. గ్రేటర్ అధ్యక్షుడు మహేందర్ పటేల్, కుసుకుంట్ల విజయ్‌కుమార్, నవీన్ తదితరులున్నారు.

పాము కాటుతో వృద్ధురాలి మృతి

ఘట్‌కేసర్: పాము కాటుతో ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి ఘట్‌కేసర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పరుశురాం కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఘట్‌కేసర్‌కు చెందిన పెద్దపాక సాయమ్మ (72) పారిశుద్ధ్య కార్మికురాలిగా పని చేస్తోంది. ఆమె కొంత కాలంగా లింగాలకుంట సమీపంలోని ఇండియన్ పెట్రోల్ బంక్‌లో పారిశుద్ధ్య కార్మికురాలిగా విధులు నిర్వహిస్తుంది. శనివారం సాయంత్రం బంక్ పరిసరాల్లో పాము కాటు వేసింది. వెంటనే అక్కడి సిబ్బంది ఆమెను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి కుమార్తె శోభ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మీర్‌పేట్ హెచ్‌బీకాలనీలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మీర్‌పేట్ హెచ్‌బీకాలనీలో మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్

యువతకు స్ఫూర్తి ప్రదాత వివేకానంద

ఉప్పల్, మల్కాజిగిరి జోన్ పరిధిలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేశ యువతతో పాటు యావత్ ప్రపంచానికి భారతదేశ గొప్పదనాన్ని చాటి చెప్పి అందరిలో స్ఫూర్తిని రగిలించిన మహనీయుడు స్వామి వివేకానందుడని, పలువురు నేతలు, ప్రజాప్రతినిధులు కొనియాడారు. భారతదేశాన్ని జాగృతం చేయడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండ్‌లో యోగ, వేదాంతశాస్త్రాలను అక్కడి వారికి పరిచయం చేశారన్నారు. హిందూ ధర్మ ప్రాశస్త్యం గురించి విదేశాల్లో ఎన్నో ఉపన్యాసాలతో స్వామి వివేకానందుడు ఎల్లలు దాటి జాగృతం చేశారు. ఆయన మాటలు ఇప్పటికి యువతను మేల్కొలుపుతూనే ఉంటాయి.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం.



వెంకట్‌రెడ్డినగర్‌లో..



వివేకానందునికి నివాళులర్పిస్తున్న దృశ్యం



నార్ల సురేష్‌ను సన్మానిస్తున్న దైవజ్ఞశర్మ



మాట్లాడుతున్న పాతగాని గోపాల్‌గౌడ్



ఏఎస్‌రావునగర్ రాధిక చౌరస్తాలో..



అల్వాల్‌లో నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు

రెడ్డి సంక్షేమ సంఘం నూతన కమిటీ



ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: నూతనంగా ఎన్నికైన కుషాయిగూడ రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకారానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. అధ్యక్షుడిగా బాల్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మొగిలి రాఘవరెడ్డి, ఉపాధ్యక్షులు బీవీ నరసింహారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కమిటీ సభ్యులు ప్రమాణం చేశారు. చంద్రశేఖర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, హనుమంతరెడ్డి, మహాదేవరెడ్డి, దయాకర్‌రెడ్డి, భూమిరెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, గంగిరెడ్డి పాల్గొన్నారు.

గ్రేటర్ యాదవ సంఘం కార్యదర్శిగా సునీల్



మల్కాజిగిరి: గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం కార్యదర్శిగా మల్కాజిగిరికి చెందిన సునీల్‌యాదవ్ నియమితులయ్యారు. సంఘం అధ్యక్షుడు వెంకటేశ్‌యాదవ్ సునీల్‌యాదవ్‌కు నియామకపత్రాన్ని అందజేశారు.

నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకం



ప్రారంభోత్సవంలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, వజ్రేష్‌యాదవ్

బోడుప్పల్: నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. బోడుప్పల్ 23వ డివిజన్‌లో కార్పొరేటర్ రాసాల వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నేరాలను అరికట్టడంలో పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, వారికి సహకారం అందించాలన్నారు. బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్, మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ గోవింద్‌రెడ్డి, ఫెడరేషన్ చైర్మన్ రాములు, డీఐ బాలస్వామి పాల్గొన్నారు.

నేడు గోదాదేవి రంగనాథుల కల్యాణం

రామంతాపూర్ : గోదాదేవి రంగనాథస్వామి కల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉప్పల్ సర్కిల్ రామంతాపూర్ రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయం, కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, ఉప్పల్‌లోని శ్రీ కనిగిరి వేంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీరామచంద్రమూర్తి ఆలయం, హబ్సిగూడలోని అభయాంజనేయ స్వామి ఆలయాలు సర్వాంగ సుందరంగా స్వామివార్ల కల్యాణానికి ముస్తాబయ్యాయి. ధనుర్మాసంలో శ్రీ గోదాదేవి రంగనాథుల వ్రతం ఆచరిస్తే అన్ని శుభాలే జరుగుతాయని పండితులు తెలిపారు.



సంక్రాంతి సంబురం

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం గంగిరెద్దుల విన్యాసాలు, జంగమ దేవరుల ఆట పాటలు, ఎరుకలసాని, పిట్టలదొర మాటలతో సందర్శకులను అలరించారు. గంగిరెద్దులు విన్యాసాలు అబ్బుర పరిచాయి.

ఉప్పల్ భగాయత్‌లో..

ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోయేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కైట్ ఫెస్టివల్‌కు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్‌రెడ్డి.దుబ్బ నర్సింహారెడ్డి, వీరారెడ్డి, హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు..

అల్వాల్: అల్వాల్ డివిజన్ భీమ్‌రావునగర్ కాలనీలో లర్నర్స్ అకాడమీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. నిర్వాహకులు తేజస్విని, రఘు, శ్రీదేవి, స్థానిక నేతలు ప్రేమ్‌కుమార్, సాజిద్, శరణగిరి పాల్గొన్నారు.

మల్లాపూర్: సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా నిర్వహించుకోవాలని కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మాజీ సైనికుడు మామిడాల సంతోష్‌రెడ్డి అన్నారు. పండుగ సందర్భంగా చిన్నారులకు పతంగులు పంపిణీ చేశారు. రాధాకృష్ణ, శ్రీకాంత్‌గౌడ్, కృష్ణారెడ్డి, రాజారెడ్డి, రాకేష్, బాలు, క్రాంతి, కిషోర్, జావీద్ పాల్గొన్నారు.



ఉప్పల్ మినీ శిల్పారామంలో..



బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ముగ్గులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి



పతంగులు పంపిణీ చేస్తున్న సంతోష్‌రెడ్డి

బీఆర్ఎస్ నేతల అరెస్ట్..

మల్లాపూర్ నేతల విడుదల

మల్లాపూర్: యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై ఎన్ఎస్‌యూఐ నేతలు దాడి చేశారని కార్పొరేటర్ పన్నాల దేవందర్‌రెడ్డి ఆరోపించారు. ఈ ఘటనకు మల్లాపూర్, నాచారం డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నేతలను తెల్లవారుజామునే ముందస్తు అరెస్ట్ చేయడం సరికాదన్నారు. అనంతరం మల్లాపూర్ బీఆర్ఎస్ నేతలు వాసుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాపోలు సతీష్, దయాకర్ రెడ్డిలను సొంత పూచీకత్తుపై నాచారం పోలీసులు విడుదల చేశారు.

కుషాయిగూడ: యాదాద్రి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడితో నగరంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా స్థానిక బీఆర్ఎస్ నేతలను ముందస్తు అరెస్ట్ చేశారు. మాజీ కార్పొరేటర్ రామారావు, కాసం మహిపాల్‌రెడ్డి, కుమారస్వామి, బాలరాజు, మురళీపంతులు, ఎస్ఏ రహీం, రాజు తదితరులను అదుపులోకి తీసుకున్నారు.



కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ నేతలు

కేలండర్ల ఆవిష్కరణ

ఉప్పల్: ఉప్పల్ కురుమ సంఘం నూతన కేలండర్‌ను హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆదివారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. కృష్ణ, ఉప్పల్ కురుమ సంఘం ప్రతినిధులు మల్లేష్, కృష్ణయ్య, కొల్లు బాలరాజ్, పెద్ద మల్లయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

◆ ఉప్పల్ చర్చెస్ ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పద్మావతి కాలనీలో జరిగిన సమావేశంలో హూరేబు చర్చి నూతన కేలండర్‌ను ఫాస్టర్ గోన పిలిప్ క్రైస్తవ పెద్దలతో కలిసి ఆవిష్కరించారు.

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మున్నూరు కాపు సంఘం కేలండర్‌ను బండిగా ర్డెన్‌లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆవిష్కరించారు. చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శ సంజీవ, శ్రవణ్, వనజ, పాశం కృష్ణమూర్తి, మధుకర్ పాల్గొన్నారు.

మల్లాపూర్: నాచారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నూతన కేలండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డిలు ఆవిష్కరించారు. రెడ్డి సంఘం నాచారం వ్యవస్థాపక అధ్యక్షుడు పోగుల వెంకటరమణారెడ్డి, అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూపాల్‌రెడ్డి, కోశాధికారి రాఘవేందర్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వీరప్రతాప్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శంకర్ రెడ్డి, బాలమ్మ పాల్గొన్నారు.

బోడుప్పల్: చెంగిచర్ల కురుమ సంఘం కేలండర్‌ను ఆదివారం బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్ ఆవిష్కరించారు. కార్పొరేటర్లు జంగయ్యయాదవ్, చందర్‌గౌడ్, కురుమ సంఘం అధ్యక్షుడు పర్వతాలు, కో– ఆప్షన్ సభ్యులు బ్రహ్మన్నగౌడ్ పాల్గొన్నారు.



కేలండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే బండారి



కేలండర్ ఆవిష్కరణలో మేయర్ అజయ్‌యాదవ్



మున్నూరు కాపు సంఘం కేలండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



హూరేబు చర్చి కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న గోన పిలిప్స్



కురుమ సంఘం కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న హరియాణా గవర్నర్ దత్తాత్రేయ

ముగ్గుల పోటీలు

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ పరిధి మల్లికార్జున నగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు వైభవంగా నిర్వహించారు. మల్కాజిగిరి పట్టణ బి– బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్ హాజరై విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

మల్కాజిగిరి: వజ్ర ఎన్‌క్లేవ్ అసోసియేషన్ టీమ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.



వజ్ర ఎన్‌క్లేవ్‌లో..



గౌతంనగర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు